క్లుప్తంగా

వ్యాఖ్యాతకు సన్మానం



శ్రీనివాస శర్మను సన్మానిస్తున్న ట్రస్ట్ సభ్యులు

మెదక్ మున్సిపాలిటీ: పట్టణానికి చెందిన వైద్య శ్రీనివాస శర్మకు ఉత్తమ వ్యాఖ్యాతగా సన్మానం లభించింది. ఆదివారం వరంగల్‌లో శ్రీ భువనేశ్వరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వాఖ్యాతగా వ్యవహరించినందుకు గాను సన్మానించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ సభ్యులు వెంకటరమణ శర్మ, రాష్ట్ర బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు వెన్నంపల్లి జగన్మోహన్ శర్మ, ఉపాధ్యక్షుడు వైద్య ప్రభాకర్ శర్మ, బ్రాహ్మణ సంఘ ప్రధాన కార్యదర్శి నాగేశ్వర సిద్ధాంతి, కోశాధికారి సముద్రాల విజయసారథి, సోమయాజుల రవీంద్ర శర్మ, నరేంద్ర గురూజీ పాల్గొన్నారు.

స్వచ్ఛతపై అవగాహన



రోడ్లను శుభ్రం చేస్తున్న సర్పంచ్ తదితరులు

టేక్మాల్(మెదక్): ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వచ్చత కార్యక్రమంలో అందరూ భాగం కావాలని ఎలకుర్తి సర్పంచ్ శ్వేతా అన్నారు. ఆదివారం గ్రామంలో మహిళలతో కలిసి వీధులను శుభ్రం చేశారు. ర్యాలీ నిర్వహించి తడి, పొడిచెత్తపై అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ మోహన్, నాయకులు మాణెయ్య, సత్యాగౌడ్, అంగన్‌వాడీ టీచర్, ఆశావర్కర్ పాల్గొన్నారు.

'వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే'



సభకు వెళ్తున్న సురేష్‌షెట్కార్, నాయకులు

పెద్దశంకరంపేట(మెదక్): కేంద్ర, రాష్ట్రాల్లో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ సురేష్ షెట్కార్, సంజీవరెడ్డి అన్నారు. ఆదివారం హైదరాబాద్ తుక్కుగూడలో నిర్వహించిన కాంగ్రెస్ విజయభేరి సభకు నారాయణఖేడ్ నియోజకవర్గం నుంచి భారీ కాన్వాయితో తరలివెళ్లారు. ఆయనతో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాయిని మధు, జనార్దన్, జైహింద్‌రెడ్డి, రాజేందర్‌గౌడ్, నారాగౌడ్, సంగమేశ్వర్, జహంగీర్, భానుగౌడ్ తదితరులున్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు



కండువా కప్పుతున్న ఎమ్మెల్యే క్రాంతికిరణ్

టేక్మాల్(మెదక్): మండలంలోని బర్దిపూర్‌కు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ముదియాడ శ్రీశైలం ఆధ్వర్యంలో అందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ సమక్షంలో పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి బంటు బేతయ్య, విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు కమ్మరి సత్యం, నాయకులు సత్యం, శంకర్, రాములు, దయాకర్, శ్రీనివాస్, యాదయ్య, మల్లయ్య, బంటురాజు, దుర్గేష్ ఉన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

మెదక్ మున్సిపాలిటీ: కల్లుగీత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆ సంఘం రాష్ట్రకార్యదర్శి రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ నెల 11న హైదరాబాద్‌లో నిర్వహించనున్న కల్లుగీత కార్మికుల మహాధర్నా పోస్టర్ ఆదివారం మెదక్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా రమేశ్‌గౌడ్ మాట్లాడుతూ కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారం చేపడుతున్న మహాధర్నాకు జిల్లాలోని కార్మికులంతా పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.

ఫోన్లు రికవరీ

మెదక్ మున్సిపాలిటీ: సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా ప్రజలు పోగొట్టుకున్న రెండు సెల్ ఫోన్లు రికవరీ చేసినట్లు పట్టణ సీఐ వెంకటేశ్ తెలిపారు. వాటిని బాధితులకు అందజేసినట్లు చెప్పారు.

అంబరాన్నంటిన సమైక్యతా సంబురాలు

జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, మండల కేంద్రాల్లో ఆయా పార్టీల నాయకులు, మున్సిపల్, పంచాయతీల్లో చైర్మన్‌లు, సర్పంచ్‌లు జాతీయ జెండాలను ఎగురవేశారు.



నిజాంపేట పోలీస్ స్టేషన్‌లో జెండా ఎగురవేస్తున్న పోలీస్ అధికారులు



నర్సాపూర్ క్యాంపు కార్యాలయం వద్ద జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి



కౌడిపల్లి: తహసీల్దార్ కార్యాలయం వద్ద జెండా వందనం చేస్తున్న అధికారులు

నర్సాపూర్: పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే చిలుములమదన్‌రెడ్డి, రెవెన్యూ డివిజన్ ఆఫీసు వద్ద ఆర్‌డీఓ శ్రీనివాసులు జాతీయ జెండాలను ఎగురవేశారు. మండల ప్రజా పరిషత్ వద్ద ఎంపీపీ అధ్యక్షురాలు జ్యోతి, రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ కమలాద్రి, మున్సిపల్ కార్యాలయం వద్ద వైస్ చైర్మన్ నయిమోద్దీన్ జాతీయ జెండా ఎగురవేశారు.

రామాయంపేట(మెదక్): మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహించిన వేడుకల్లో చైర్మన్ జితేందర్‌గౌడ్ జెండా ఎగరువేశారు. కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

పెద్దశంకరంపేట(మెదక్): ఎంపీపీ జంగం శ్రీనివాస్, తహసీల్దార్ గ్రేస్‌బాయిలు జాతీయజెండా ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రఫీఖ్ ఉన్నీసా, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మురళి, సర్పంచ్ సత్యనారాయణ పాల్గొన్నారు.

పెద్దశంకరంపేట(మెదక్): బీజేపీ పార్టీ కార్యాలయం మండల అధ్యక్షుడు కోణం విఠల్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. సర్పంచ్ సుధాకర్, నాయకులు శ్రావణ్, దమ్ము సాయిలు, క్రిష్ణ, విజయ్, భూషణం, సంగమేశ్వర్ పాల్గొన్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): మండల పరిషత్ వద్ద ఎంపీపీ భాగ్యలక్ష్మి, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ నారాయణగౌడ్, అమరవీరుల స్తూపం వద్ద బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

నిజాంపేట(మెదక్): పోలీస్ స్టేషన్, ఎంపీడీఓ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, వ్యవసాయ కార్యాలయం, వివిధ గ్రామాల పంచాయితీ కార్యాలయాల వద్ద జాతీయ జెండాలను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ సిద్ధరాములు, ఎంపీడీఓ జగదీశ్వర్ చారి, తహసీల్దార్ సురేష్ కుమార్ పాల్గొన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీపీ రాజునాయక్, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఆంజనేయులు, పీఆర్ డిప్యూటీఈఈ అమరేశ్వర్, ఏఓ శ్వేతాకుమారి, మండల సమాఖ్య అధ్యక్షురాలు మమత, పశువైద్యాధికారి రాజు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

అల్లాదుర్గం(మెదక్): ప్రభుత్వ కార్యాలయాల నిర్వహించిన వేడుకల్లో ఎంపీపీ అనిల్‌కుమార్‌రెడ్డి, ఎంపీడీఓ శంకర్, తహసీల్దార్ సతీశ్ పాల్గొన్నారు.

టేక్మాల్(మెదక్): మండలంలో నిర్వహించిన వేడుకల్లో పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, యువకులు పాల్గొన్నారు.

పాపన్నపేట(మెదక్): ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీపీ చందన, రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ లక్ష్మణ్ బాబు జెండాలు ఎగురవేశారు.

కౌల్దారం(నర్సాపూర్): మండలలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలంలో నిర్వహించిన వేడుకల్లో ఎంపీపీ వినోదరెడ్డి, వైస్ ఎంపీపీ విశ్వంభర, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు లక్ష్మిరెడ్డి, సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలో నిర్వహించిన వేడుకల్లో తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, వైస్ ఎంపీపీ విఠల్‌రెడ్డి, ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి, సర్పంచ్ మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

వెల్దుర్తి(తూప్రాన్): ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీపీ స్వరూప, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ తులసీరాం, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ మధుసూధన్‌గౌడ్, పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ భాగ్యలక్ష్మి జెండా ఎగురవేశారు.

చేగుంట(తూప్రాన్): చేగుంటలో పలు గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద ప్రజాప్రతినిధులు అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలోని మండల నాయకులు, ఆయా పార్టీల ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.



రామాయంపేటలో జెండా ఎగురవేస్తున్న మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్



చిన్నశంకరంపేట: మండలంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద..



పెద్దశంకరంపేటలో...



తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంపై...



అల్లాదుర్గం: ఎంపీపీ కార్యాలయం వద్ద..

ఘనంగా విశ్వకర్మ జయంతి



కాళ్లకల్‌లో జెండా ఆవిష్కరణ చేసిన విశ్వకర్మ సభ్యులు



మెదక్: విశ్వకర్మ నాయకులను సన్మానిస్తున్న బీజేపీ శ్రేణులు

నర్సాపూర్‌రూరల్: మండలంలోనిపెద్ద చింతకుంట శివారులో పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ఆదివారం శ్రీ విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. పట్టణంలో విశ్వకర్మ జెండాను ఆవిష్కరించారు. శ్రీ విశ్వకర్మ భగవానుడి రథంపై ఊరేగించి, ఆలయంలో యజ్ఞం నిర్వహించారు. ఎమ్మెల్యే మదన్ రెడ్డి హాజరై పూజలు చేశారు.

బీజేపీ ఆధ్వర్యంలో..

మెదక్: విశ్వకర్మ జయంతి సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణ భవనంలో జిల్లా, రాష్ట్ర బాధ్యులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జనార్దన్ రెడ్డి, తాళ్లపల్లి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి విజయ్, జిల్లా అధికార ప్రతినిధి నందా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలో నిర్వహించిన వేడుకల్లో వడ్ల మహేష్, కాళ్లకల్‌లో మండల ప్రధాన కార్యదర్శి శ్రీధర్ ఆధ్వర్యంలో జెండావిష్కరణ చేశారు. గ్రామాల్లో బైక్ ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో రంగాయపల్లి ఉప సర్పంచ్ నవీన్‌చారి, తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తి(తూప్రాన్): జలాల్‌పూర్ గ్రామంలో నిర్వహించిన వేడుకల్లో శ్రవణ్‌కుమార్, వినోభ, మల్లేశం, దేవచారి తదితరులు పాల్గొన్నారు.

అల్లాదుర్గం(మెదక్): వీరభద్ర దేవాలయం వద్ద మండలంలో నిర్వహించిన వేడుకల్లో పాపయ్య, సభ్యులు కుమార్, బ్రహ్మయ్య, మల్లప్ప యాదప్ప దుర్గేష్, నారాయణ, దొండప్ప గోపాల్, సంగన్న చంద్రయ్య, శేఖర్ పాల్గొన్నారు.

పెద్దశంకరంపేట(మెదక్): స్వర్ణకార సంఘం, విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మండల అధ్యక్షుడు బాయికాడి నర్సింలు తదితరులున్నారు.

పాలాభిషేకం..

హవేళిఘణాపూర్(మెదక్): ప్రధాని మోడీ విశ్వకర్మ యోజన పథకం ప్రవేశపెట్టడంతో హవేళిఘణాపూర్‌లో విశ్వకర్మ సభ్యులు మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.

పాపన్నపేట(మెదక్): వెంకటేశ్వర స్వామి ఆలయంలో హోమం నిర్వహించి, విశ్వకర్మ పటానికి పూల మాలలు వేశారు. మిన్‌పూర్ ఎంపీటీసీ కుబేరుడు, పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్ చారి, సాయిలు, సిద్దిరాములు పాల్గొన్నారు.

టేక్మాల్(మెదక్): విశ్వ కర్మ, విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మండల అధ్యక్షులు కమ్మరి సిద్దయ్య, గ్రామ అధ్యక్షులు ప్రసాద్, నాయకులు నారాయణ, సత్యం, పవన్, పండరి పాల్గొన్నారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): ఫైజాబాద్, అంతారం గ్రామాల్లో వేడుకల్లో సర్పంచ్ మనోహర, ఎంపీటీసీ మల్లమ్మ, విశ్వకర్మ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో దశరథ, బ్రహ్మం, శ్యాములు, శేఖర్, జోగయ్య, నర్సింలు పాల్గొన్నారు.

రేగోడ్(మెదక్): శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మఠంలో ప్రత్యేక పూజలు చేశారు.

తూప్రాన్: పట్టణంలోని బ్రహ్మంగారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో చైర్మన్ రవీందర్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ మోహన్, పీఆర్‌డీఈ నర్సింలు, విశ్వకర్మ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మెదక్ మున్సిపాలిటీ: మెదక్ పట్టణంలోని పిట్లం బేస్ వీధిలో గల శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మఠంలో విశ్వకర్మ ఎంప్లాయిస్ సొసైటీ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలను నిర్వహించారు.

మట్టి గణపతుల పంపిణీ

చిన్నశంకరంపేట(మెదక్)/హవేళిఘణాపూర్(మెదక్): పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరు మట్టి గణపతులను పూజించాలని నాయకులు అన్నారు. ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అందించిన వినాయక మట్టి ప్రతిమలను ఆదివారం మండలంలోని ఆయా గ్రామాల్లో పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పట్లోరి రాజు, బండారు స్వామి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, ఎంపీటీసీ బాప్పల్లి యాదగిరి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు చంద్రం ఉన్నారు. హవేళిఘణాపూర్ మండలాల్లో మట్టి వినాయకులను మంభోజిపల్లి సర్పంచ్ ప్రభాకర్, హవేళిఘణాపూర్‌లో నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రతిమలను పంపిణీ చేశారు.

నిజాంపేట(మెదక్): మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి అందించిన మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సిద్ధరాములు, ఎంపీడీఓ జగదీశ్వర్ చారి, సర్పంచ్ అనూష, ఉప సర్పంచ్ బాబు, ఎంపీటీసీలు బాల్ రెడ్డి, లహరి, సురేష్, ఎంపీఓ రాజేందర్ పాల్గొన్నారు.

నర్సాపూర్: మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేసినట్లు మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్ తెలిపారు. పట్టణానికి చెందిన రాయరావు చెరువు వద్ద మొక్కలు నాటారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ నయిమోద్దీన్, కౌన్సిలర్లు అశోక్‌గౌడ్, రాంచందర్ పాల్గొన్నారు. పట్టణానికి చెందిన యువకులు సాయికిరన్, అరున్‌లు పట్టణంలోని శివాలయంలో సోమవారం మట్టి వినాయక విగ్రహాలను అందచేస్తామని తెలిపారు.



నిజాంపేటలో విగ్రహాలు పంపిణీ చేస్తున్న నాయకులు

పరిసరాల శుభ్రత పాటించాలి

వెల్దుర్తి(తూప్రాన్): ప్రతిఒక్కరూ పరిసరాల శుభ్రత పాటించాని సర్పంచ్ భాగ్యలక్ష్మిఆంజనేయులు అన్నారు. ఆదివారం వెల్దుర్తి గ్రామంలోని పరిసరాలలో పేరుకుపోయిన చెత్తచెదారాన్ని తొలగించారు. కార్యక్రమంలో సెక్రటరీ బలరాంరెడ్డి, మాజీ జెడ్పీటీసీ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సాయుధ పోరాట స్ఫూర్తిని కొనసాగించాలి

చేగుంట(తూప్రాన్): సాయుధ పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చుక్క రాములు అన్నారు. పోలంపల్లి శివారులోని కేవల్ కిషన్ సమాధి వద్ద ఆదివారం సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకులు మల్లేశం, మహేందర్‌రెడ్డి, లక్ష్మినారాయణ, సంతోష్, నాగేందర్‌రెడ్డి, బాలమణి, అజయ్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

యాదవులకు అండగా ప్రభుత్వం

తూప్రాన్: యాదవ సామాజికవర్గానికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. తూప్రాన్‌లో యాదవ సంఘం భవన నిర్మించాలని కోరుతూ ఆ సంఘం నాయకులు ఆదివారం ప్రతాప్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. యాదవ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్, నాయకులు సత్యనారాయణ యాదవ్, పుల్లమల్లేష్ యాదవ్, దుర్గారాజుయాదవ్, పుల్ల కృష్ణయాదవ్, శివయాదవ్ పాల్గొన్నారు.

స్వచ్ఛతతోనే వ్యాధులు దూరం

మనోహరాబాద్(తూప్రాన్): స్వచ్ఛత పాటించడం ద్వారా వ్యాధులు దూరంగా ఉండవచ్చని ప్రజాప్రతినిధులు అన్నారు. ఆదివారం మనోహరబాద్ మండలంలోని పర్కిబండ, కోనాయపల్లి(పీటీ) గ్రామాల్లో పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు అర్జున్, ప్రభావతి, నాయకులు చంద్రశేఖర్ తదితరులు నిర్వహించారు.

సంక్షిప్త వార్తలు

◆ **బీజేపీలో చేరికలు**

హవేళిఘణాపూర్(మెదక్): ప్రధాని మోడీ పథకాలకు ఆకర్షితులై బీజేపీ పార్టీలో చేరుతున్నట్లు రాజ్‌పేట విశ్మకర్మలు పేర్కొన్నారు. ఆదివారం హైకోర్టు న్యాయవాది, బీజేపీ నాయకులు తాళ్లపల్లి రాశేఖర్ ఆధ్వర్యంలో రాజ్‌పేటకు చెందిన దాదాపు 50 మంది విశ్మకర్మలు బీజేపీలో చేరారు.

◆ **నిత్యావసరాలు పంపిణీ**

రామాయంపేట(మెదక్): ప్రధాని మోడీ జన్మదినం సందర్భంగా నార్సింగి మండలంలో బీజేపీ కార్యకర్తలు పారిశుద్ధ్య కార్మికులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సత్యపాల్‌రెడ్డి, చేగుంట వైస్ ఎంపీపీ రాంచంద్రం, నాయకులు రాజగోపాల్, బాల్‌రెడ్డి, పార్టీ నార్సింగి పట్టణాధ్యక్షుడు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

◆ **సరుకులు అందజేత**

చేగుంట(తూప్రాన్): ప్రధాని మోడీ జన్మదినం సందర్భంగా మండలంలోని గొల్లపల్లి, మక్కరాజీపేట, కర్నాల్‌పల్లి గ్రామాల్లో పారిశుద్ధ్య కార్మికులకు బీజేపీ నాయకులు నిత్యావసర సరుకులు అందించారు. కార్యక్రమాల్లో బీజేపీ సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎల్లారెడ్డి, వైస్ఎంపీపీ రాంచంద్రం, సంజీవరెడ్డి, రఘువీర్‌రావ్, సంతోష్‌రెడ్డి, వెంకట్, రమేశ్, శ్రీశైలం, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

◆ **సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వెంకట్రావుపేటకు చెందిన ఊట్ల సాదుల్లకు రూ.26వేలు, గాండ్ల కిరణ్‌కు రూ.1.50లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆదివారం ఎంపీపీ రాజునాయక్, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు సార రామాగౌడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కవిత, ఎంపీటీసీ సార స్వప్న, నాయకులు కుత్‌బొద్దిన్, అమర్‌సింగ్, కిషోర్‌గౌడ్, రాజు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలం బద్రాయ తండాకు చెందిన పి.నిర్మలకు మంజూరైన రూ.లక్ష సీఎంఆర్ఎఫ్ చెక్కును సర్పంచ్ బుజ్జిబాయి అందించారు.

నర్సాపూర్: సీఎం రిలీఫ్ ఫండ్ పథకంతో పేదలకు ఎంతో మేలు జరుగుతుందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి అన్నారు. ఆదివారం వివిధ మండలాలకు చెందిన పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు.

◆ **మాజీ సర్పంచ్ కన్నుమూత**

వెల్దుర్తి(తూప్రాన్): మాసాయిపేట మండలం కొప్పులపల్లికి చెందిన మాజీ సర్పంచ్ సాయంగారి సత్యమ్మ(90) శనివారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందారు. 2013 నుంచి 2018 వరకు సర్పంచ్‌గా కొనసాగారు. ఎంపీపీ స్వరూప, జెడ్పీటీసీ రమేశ్‌గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, మాసాయిపేట సర్పంచ్ మదుసూధన్‌రెడ్డి, నాయకులు బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు.

◆ **కాంగ్రెస్‌లో చేరికలు**

పాపన్నపేట(మెదక్): మండలంలోని పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అర్కెల బీఆర్ఎస్ నాయకులు జనార్ధన్ రెడ్డి నాయకత్వంలో 70 మంది మ్యాడం బాలకృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.

◆ **సమస్యలు పరిష్కరించాలి**

కొల్చారం(నర్సాపూర్): గ్రామంలో తాగునీటి, పారిశుద్ధ్య సమస్యలు తలెత్తుతున్నప్పటికీ గ్రామ పంచాయతీ కార్యదర్శి సకాలంలో స్పందించడం లేదని మండలంలోని పైతరలో ఆదివారం జరిగిన గ్రామ సభలో గ్రామస్తులు ఆరోపించారు. స్పందించిన సర్పంచ్ సమస్యల పరిష్కారానికి త్వరలోనే చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమావేశంలో కో ఆప్షన్ మెంబర్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ భానుప్రకాష్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, వార్డు మెంబర్లు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

◆ **ఎల్ఓసీ అందజేత**

వెల్దుర్తి(తూప్రాన్): మండలంలోని మానెపల్లికి చెందిన కృష్ణకు ప్రభుత్వం ద్వారా మంజూరైన రూ.2లక్షల ఎల్ఓసీని ఆదివారం రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునితారెడ్డి అందజేశారు.

◆ **జాబితాలో పేరు సరి చూసుకోవాలి**

నర్సాపూర్: ఓటరు జాబితాలో ప్రతి ఓటరు తన పేరును సరి చూసుకోవాలని ఆర్‌డీఓ శ్రీనివాసులు కోరారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈనెల 18, 19 తేదీల్లో ఓటర్లు తమ పేర్లను ఓటరు జాబితాలో సరి చూసుకుని ఏమైనా తప్పులు ఉంటే సవరణ కోసం అవసరమైన ఫారం నింపి ఇవ్వాలని సూచించారు. గృహలక్ష్మి పథకం కింద ఆర్థిక సహాయం కోసం నియోజకవర్గ పరిధిలో 16వేల దరఖాస్తులు వచ్చాయని.. వాటిని పరిశీలించగా అందులో 9,665 దరఖాస్తులు అర్హత సాధించాయని చెప్పారు. కాగా రేషన్‌కార్డు కల్గిన ప్రతి లబ్ధిదారుడు ఈకేవైసీ చేయించుకోవాలని సూచించారు. సమావేశంలో డీఏఓ సహదేవ్, నర్సాపూర్ తహసీల్దార్ కమలాద్రి పాల్గొన్నారు.

◆ **సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం**

చేగుంట(తూప్రాన్): మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో వ్యవసాయ భూముల ఫారెస్టు సమస్యలను పరిష్కరించినందుకు సీఎం కేసీఆర్ చిత్రపటానికి గ్రామస్తులు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు శ్రీనివాస్, జెడ్పీటీసీ శ్రీనివాస్, ఇబ్రహీంపూర్ సర్పంచ్ రాములు, నాయకులు పాల్గొన్నారు.

◆ **ఆర్థికసాయం**

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని సామ్య తండాకు చెందిన జెమిని కుటుంబానికి జెడ్పీటీసీ పబ్బ మహేష్‌గుప్తా ఆదివారం రూ.5 వేల నగదు నిత్యావసర సరుకులు అందజేశారు. తుక్యాతండాకు చెందిన కిషన్ కుటుంబ సభ్యులకు రూ. 5 వేలు అందజేశారు.

◆ **కొనసాగుతున్న స్వచ్ఛభారత్**

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని కూచారంలో నేచర్ ఐకాన్ యువత ఆధ్వర్యంలో ఆదివారం స్వచ్ఛభారత్ నిర్వహించారు. ఈ సందర్భంగా 283వ వారంలో భాగంగా యువజన భవనం వద్ద సర్పంచ్ నరేందర్‌రెడ్డి, యువకులు పరిసరాలను శుభ్రం చేశారు.

◆ **మరమ్మతు**

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని మనంతాయపల్లితండా పంచాయతీ ధనుజా తండాలో రక్షిత మంచినీటి పథకం ట్యాంక్ వద్ద ఆదివారం మరమ్మతులు నిర్వహించి లీకేజీ సమస్యను పరిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ జీవుల, పంచాయతీ కార్యదర్శి బషీరొద్దీన్, భాస్కర్ పాల్గొన్నారు.

◆ **రవీంద్రశర్మకు సహస్ర చండీయాగ శిరోమణి బిరుదు**

తూప్రాన్: హన్మకొండ పట్టణంలో ఆదివారం భువనేశ్వరిమాత చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో బ్రాహ్మణ మేధోమథన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షుడు మోత్కూరి రామేశ్వరరావు బృందం 1,028 చండీ యాగాలు నిర్వహించిన సోమయాజుల రవీంద్రశర్మకు సహస్ర చండీయాగ శిరోమణి బిరుదు ప్రదానం చేశారు. భువనేశ్వరిమాత చారిటబుల్ ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.